క్లుప్తంగా

తపస్ ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గం

చేగుంట(తూప్రాన్): తపస్ ఉపాధ్యాయ సంఘం మండలాధ్యక్షుడిగా రావుల వెంకటేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్లం, లక్ష్మణ్‌ల ఆధ్వర్యంలో చేగుంట మండల తపస్ సంఘం సమావేశం ఏర్పాటు చేసి, నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రావుల వెంకటేశ్, ప్రధాన కార్యదర్శిగా కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్ అమరేశ్వరీ సంగీత, కోశాధికారిగా వేముల శ్రీనివాస్, కార్యదర్శులుగా రాధ, సరస్వతి, శ్రీలత, రమేశ్, సిద్ధిరాములు, మంజులత, స్వరూప, కార్యవర్గ సభ్యులుగా వనిత, సంధ్యారాణి, మాధురి, నర్సింహారెడ్డి, రేవతిలను ఎన్నుకున్నారు. ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై నిరంతర పోరాటంలో ముందుండాలని తీర్మానం చేశారు.

ఉద్యోగులకు డీఏలు ఇవ్వాలి

నర్సాపూర్: ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న డీఏలు ఇవ్వాలని పీఆర్‌టీయూ మండలాధ్యక్షుడు లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, పీఆర్సీ కమిషన్ వేసి, ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఎన్నికల హామీ మేరకు తమకు ఇవ్వాలని డీఏ ఇవ్వాలని ఆయన కోరారు.

కూచారంలో స్వచ్ఛభారత్


కూచారంలో మొక్కలు నాటుతున్న యువత

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కూచారం గ్రామంలో నేచర్ ఐకాన్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛ భారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా హరితవనంలో మొక్కల పాదులను శుభ్రం చేశారు. పిచ్చి మొక్కలను, చెత్త చెదారాన్ని తొలగించి డంప్‌యార్డ్‌కు తరలించారు. కొత్తగా గుంతలను తీసి మొక్కలు నాటి, వనంలోని మొక్కలకు నీరు పట్టారు.

పొరదేవి ఆలయానికి బయలుదేరిన స్వాములు


కాద్లూర్‌తండాలో పూజలు నిర్వహిస్తున్న గిరిజన స్వాములు

టేక్మాల్(మెదక్): మండలంలోని కాద్లూర్‌తండాలోని సంత్ సేవాలాల్ మహారాజ్, భవాని మాతా ఆలయంలో ఆదివారం స్వాములు పూజలు నిర్వహించారు. అనంతరం మహారాష్ట్రలోని పొరదేవి మందిరానికి బయలుదేరారు. ఏటా 21రోజుల పాటూ నిర్వహించిన దీక్షను ముగించేందుకు పొరదేవి మందిరానికి వెళ్తామని అన్నారు. ఇందులో తండాపెద్దలు, గిరిజన స్వాములు పాల్గొన్నారు.

శేరిపల్లి గ్రామ గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక


సంఘం కార్యవర్గ సభ్యులు

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండలంలోని శేరిపల్లి గ్రామంలో ఆదివారం గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. గౌడ సంఘం నూతన అధ్యక్షుడిగా తాళ్ల రవీందర్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా సందిగారి నర్సింలుగౌడ్, కార్యదర్శిగా నాగులగారి మధుగౌడ్, ఉప కార్యదర్శిగా సందిగారి అశోక్‌గౌడ్, కోశాధికారిగా స్వామిగౌడ్, ఎస్.చంద్రగౌడ్, గౌరవ అధ్యక్షులుగా తాళ్ల కృష్ణాగౌడ్, చిన్న కృష్ణాగౌడ్, సందిగారి చంద్రంగౌడ్ ఎన్నికయ్యారు.

ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో వ్యక్తి ఆత్మహత్య

తూప్రాన్: సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నెంటూరుకు చెందిన వ్యక్తి తూప్రాన్‌లో ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఎస్‌ఐ శివానందం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నెంటూరుకు చెందిన కొండూరు శ్రీశైలం(45) కొంతకాలంగా తూప్రాన్‌లో టైల్స్ వేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్‌ఐ తెలిపారు.


కౌడిపల్లి(నర్సాపూర్): మహమ్మద్‌నగర్‌లో బోనాల ఊరేగింపు

వైభవంగా పోచమ్మ బోనాలు

కొల్చారం, కౌడిపల్లి మండలాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా గ్రామస్తులు గ్రామదేవత పోచమ్మకు బోనాలు తీసి, మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం గ్రామస్తులు డప్పుచప్పుళ్లు డోలు వాయిద్యాలు, పోతురాజుల విన్యాసాలతో మహిళలు బోనాలు ఊరేగించి, అమ్మవార్లకు సమర్పించారు. ఈ సందర్భంగా పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో గ్రామాల్లో పూర్తిగా సందడి వాతావరణం నెలకొంది.


కొల్చారం(నర్సాపూర్): రంగంపేటలో బోనాల ఊరేగింపు

ఆర్‌ఎస్‌ఎస్ ఉత్సవాలు


రామాయంపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్‌ఎస్‌ఎస్ స్వయం సేవకులు


కొల్చారం(నర్సాపూర్): రంగంపేటలో..


పాపన్నపేటలో ..

కొల్చారం(నర్సాపూర్): ప్రపంచంలోనే అతి పెద్ద స్వచ్ఛంద సంస్థ అయిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మండలంలోని రంగంపేటలో ఆ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ హెగ్డేవార్, గురూజీ చిత్రపటాలకు నివాళులర్పించారు. సంఘ ప్రార్థన అనంతరం గ్రామంలో పద సంచలనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల పరిసర ప్రాంతాలకు చెందిన స్వయం సేవకులు పాల్గొన్నారు.

రామాయంపేటలో కథం తొక్కిన కార్యకర్తలు

రామాయంపేట(మెదక్): ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా రామాయంపేటలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కార్యకర్తలు కథం తొక్కారు. ఈ సందర్భంగా వందలాది మంది కార్యకర్తలు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ముందుగా భరతమాత ఆలయం వద్ద ఆర్‌ఎస్‌ఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రార్థన చేశారు. సాయంత్రం ధ్వజా రోహణం, ఆయుధ పూజలు నిర్వహించారు. మంజీరా విద్యాలయంలో జరిగిన సమావేశంలో సంఘం సామాజిక సద్భావన సహ ప్రాంత ప్రముఖ్ చక్రవర్తుల రామకృష్ణ మాట్లాడారు. సంఘం రామాయంపేట బాధ్యుడు పండరినాథ్ వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేశారు. వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు సత్యం, నిజాంపేట ఎంఈఓ యాదగిరి, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పంజా విజయకుమార్, ఇతర ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పాపన్నపేటలో పద సంచాలన్

పాపన్నపేట(మెదక్): మండల కేంద్రం పాపన్నపేటలో ఆదివారం ఆర్‌ఎస్‌ఎస్ పద సంచాలన్ నిర్వహించారు. దసరా, ఆర్‌ఎస్‌ఎస్ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని మెదక్ విభాగ్ ప్రచారక్ ప్రముఖ్ బండి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కార్యకర్తలు పుర వీధుల గుండా పద సంచాలన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ దేశంలో పుట్టడం మనకు గర్వకారణమని, ప్రతీ ఒక్కరు దేశం కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దండ కార్యవాహ దుర్గేశ్, తోట రవీందర్, కృష్ణ, సుంకరి సాయిలు, టేక్మాల్, మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో ఆర్‌ఎస్‌ఎస్ మార్చ్ ఫాస్ట్

నర్సాపూర్: పట్టణంలో ఆర్‌ఎస్‌ఎస్ సేవకులు ఆదివారం ర్యాలీ చేశారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కాలేజీ మైదానంలో సహావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో స్థానిక ప్రముఖ వైద్యురాలు డాక్టర్ వీణకుమారి, ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా కార్యదర్శి నాగభూషణం పాల్గొని పలు అంశాలపై మాట్లాడారు.


చిలప్‌చెడ్(నర్సాపూర్): సోమక్కపేట్‌లో అమ్మవారి సేవలో భక్తులు


పెద్దశంకరంపేట(మెదక్): గడికోటలో అమ్మవారికి పూజలు

దుర్గమ్మతల్లి.. కాపాడమ్మ

జిల్లా వ్యాప్తంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఆయా గ్రామాల్లో మండపాల్లో ప్రతిష్ఠించిన దుర్గమ్మలకు భక్తులు పూజలు, భజన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఆదివారం నాలుగవ రోజు ఆలయాల్లో అమ్మవార్లు లలితాదేవి అవతారంలో అలంకరించారు.


కౌడిపల్లిలో అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి, తదితరులు


మనోహరాబాద్‌లో అమ్మవారి పూజలు


చిన్నశంకరంపేట(మెదక్): కొర్విపల్లిలో ..


తునికి నల్లపోచమ్మ దేవి ఆలయంలో..

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత


కోనాపూర్‌లో చెక్కు అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

రామాయంపేట(మెదక్): మండలంలోని కోనాపూర్ గ్రామానికి చెందిన పోచవ్వకు సీఎంఆర్‌ఎఫ్ కింద మంజూరైన రూ. 42 వేల చెక్కును ఆదివారం కాంగ్రెస్ నాయకుడు, సహకార సంఘం డైరెక్టర్ సిద్ధరాములు అందజేశారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ సహకారంతో ఈ నిధులు మంజూరయ్యాయని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు విద్యాసాగర్, మహిపాల్‌రెడ్డి, సురేశ్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సతీశ్ పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): సీఎంఆర్‌ఎఫ్‌ను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యంతో వివిధ ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రమణగౌడ్, చంద్రగౌడ్, మన్సూర్, స్వామి, రాజు, లక్ష్మీనర్సయ్య తదితరులు ఉన్నారు.

సన్మానం

రామాయంపేట(మెదక్): ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎంఈఓ యాదగిరి, హెచ్‌ఎం నవాత్ ప్రమోద్, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి రామును సంఘం ప్రతినిధులు ఆదివారం సన్మానించారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు నవాత్ శ్రీనివాస్, సంఘం కోశాధికారి మనోహర్, ఇతర ప్రతినిధులు నవాత్ సుధాకర్, ప్రసాద్, చింటూ, మహేశ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.


ఎంఈఓ, తదితరులను సన్మానించిన సంఘం ప్రతినిధులు

ఏడుపాయలకు గిరిజనుల పాదయాత్ర

కౌడిపల్లి(నర్సాపూర్): మండల పరిధిలోని భరియంద్ తండాలో జగదాంబదేవి, సేవాలాల్ మహారాజ్ ఆలయం వద్ద దీక్ష తీసుకున్న గిరిజన స్వాములు ఆదివారం ప్రేత్యేక పూజలు చేశారు. 21 రోజులు దీక్షలు ఉన్న స్వాములు వారి సంప్రదాయమైన భోగ్‌బండార్ (హోమం) నిర్వహించారు. అనంతరం వారు హరిచంద్ తండా నుంచి ఏడుపాయల దుర్గాభవాని ఆలయం వరకు పాదయాత్ర చేసి అమ్మవారి పూజలు జరిపించి, మొక్కులు తీర్చుకున్నారు. తండా వాసులు పాల్గొన్నారు.


ఏడుపాయల అమ్మవారిని దర్శించుకుంటున్న హరిచంద్ తండా స్వాములు

కోతుల దాడిలో బాలుడికి గాయాలు

శివ్వంపేట(నర్సాపూర్): కోతులు దాడి చేసిన సంఘటనలో బాలుడికి గాయాలైన సంఘటన మండల పరిధిలోని పెద్దగొట్టిముక్ల గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన 10 ఏళ్ల బాలుడు మధుకర్ ఇంటి ఎదుట నిల్చొని ఉండగా, కోతులు దాడి చేయడంతో చేతులు, పలుచోట్ల తీవ్ర గాయాలు కాగా కుటుంబ సభ్యుల చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. గ్రామంలో కోతుల బెడద ఎక్కువైందని ఇళ్లలోకి వచ్చి కోతులు దాడులు చేస్తున్నాయని గ్రామస్తులు వాపోయారు. సంబంధిత అధికారులు కోతులను గ్రామం నుంచి పారదోలేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అపూర్వ సమ్మేళనం


గురువులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

మెదక్‌జోన్: పట్టణంలోని ఉన్న వివేకానంద పబ్లిక్ స్కూల్‌ల్లోని విద్యార్థులకు కేరళ ఉపాధ్యాయులు పాఠాలు బోధించారు. ప్రస్తుతం ఆ పాఠశాలను తీసివేశారు. కాగా అప్పట్లో ఆ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం కేరళకు వెళ్లి గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జమీల, శ్యామల, రాధిక, విద్యార్థులు మేడిశెట్టి శంకర్, మేడి సతీష్ రావు, రవికుమార్ మేఘన, రాజు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా సేవలందిస్తా..


ఆర్థికసాయం అందిస్తున్న డాక్టర్ మోహన్ నాయక్

మెదక్ మున్సిపాలిటీ: అర్హులైన నిరుపేదలకు అన్ని విధాలుగా సాయం అందిస్తానని లీలా గ్రూప్స్ చైర్మన్ డాక్టర్ మోహన్‌నాయక్ అన్నారు. మెదక్ పట్టణంలోని పిట్లంబేస్ వీధికి చెందిన గోపాల్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా మోహన్ నాయక్ ఆదివారం ఆ కుటుంబాన్ని పరామర్శించి, నిత్యావసర సరుకులతో పాటు కొంత ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ గోదల జ్యోతి ఆయనను సన్మానించారు. జిల్లాలో అర్హులైన నిరుపేదలు నేరుగా సంప్రదిస్తే సాయం అందిస్తానని ఆయన తెలిపారు.

ఏమేమి పువ్వొప్పునే గౌరమ్మ


శివ్వంపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటతో పలు గ్రామాల్లో చిన్న బతుకమ్మ వేడుకలు కనుల పండువగా కొనసాగుతున్నాయి. మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా వివిధ రకాల పూలతో పేర్చిన బతుకమ్మలను పేర్చారు. వాటిని ఆలయాల వద్ద పెట్టి ఏమేమి పువ్వొప్పునే గౌరమ్మ.. ఏమేమి కాయొప్పునే గౌరమ్మ అంటూ పాటలు పాడుతూ.. బతుకమ్మ ఆడారు. అనంతరం చెరువులు, కుంటలు, కోనేటిల్లో వాటిని నిమజ్జనం చేశారు.


డీఎస్సీలో మాదిగలకు అన్యాయం

చేగుంట(తూప్రాన్): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వైఖరితో డీఎస్సీ ఫలితాల్లో మాదిగలకు అన్యాయం జరిగిందని ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు రామస్వామి అన్నారు. ముఖ్యమంత్రి వైఖరితో మాదిగలకు జరిగిన అన్యాయంపై చేగుంటలో ఆయన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2024 నుంచి ఎస్సీ వర్గీకరణ జరుపుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్పును గుర్తు చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వర్గీకరణ అమలు చేయకుండా డీఎస్సీ ఫలితాలు వెలువరించడంతో డీఎస్సీ ఫలితాల్లో 12 వందల మంది ఎస్సీలకు అన్యాయం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైఖరిని నిరసిస్తూ ఈనెల 9న జిల్లా కేంద్రంలో నిర్వహించే భారీ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. మద్దూరి కృష్ణ, సాయిబాబా, శంకర్, రాములు, యాదగిరి, నరేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


చేగుంటలో నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

తుంబురేశ్వరాలయం సందర్శన

టేక్మాల్(మెదక్): మండలంలోని వెల్పుగొండ తుంబురేశ్వరాలయాన్ని ఢిల్లీ, హైదరాబాద్‌లకు చెందిన జైన మతపెద్దలు ఆదివారం సందర్శించారు. వేల్పుగొండ దేవతల గుట్టపైన ఉన్న పార్శ్వనాథ విగ్రహం అపహరణకు గురైన విషయాన్ని తెలుసుకొని ఆలయాన్ని సందర్శించినట్లు తెలిపారు. జైన మత పెద్దలు మనోజ్ జైన్, ఆసిన్ జైన్ కుటుంబ సమేతంగా రాగా వారితోపాటు జోగిపేట వర్ధమాన్ జైన్, కృష్ణప్రసాద్, జోగిపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జోగినాథ్, దివ్యాంగుల ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్ రెడ్డితో కలిసి టేక్మాల్ పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న జైన విగ్రహాన్ని చూశారు. అనంతరం వేల్పుగొండ గ్రామాన్ని సందర్శించి విగ్రహం దొంగలించిన స్థలాన్ని పరిశీలించారు. రామ మందిరం ఆలయ కొండపై ఉన్న భారీ కాశీనాథుని విగ్రహం తిలకించారు.


వెల్పుగొండ ఆలయం వద్ద జైన మతస్తులు

విరిగిన స్తంభాలు..

కౌడిపల్లి(నర్సాపూర్): ప్రమాదవశాత్తు స్తంభాలు విరిగిపడ్డ సంఘటన మండలంలోని రాజిపేట పరిధిలోని గాయరగూడెం వద్ద ఆదివారం జరిగింది. గాయరగూడెంలో ఓ ఇంటి వద్ద ప్రమాదకరంగా ఉన్న చెట్టును కొట్టే క్రమంలో ఆ చెట్టు విద్యుత్ తీగలపై పడింది. దీంతో రెండు స్తంభాలు విరిగి కింద పడ్డాయి. ఈ సమయంలో జనం లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. విద్యుత్ అధికారులను వెంటనే కొత్త స్తంభాలను వేశారు.


గాయరగూడెంలో విరిగిన స్తంభం